RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
CINEMA
QUICK TODAY
quicktodaynews.com
శుక్రవారం 6 జూన్ 2025




## సింగర్‌గా అదరగొట్టిన శృతి

ప్రముఖ నటుడు కమల్ హాసన్ కూతురు శృతి హాసన్ గురించి నటిగా, సింగర్‌గా అదరగొడుతోంది. కొన్నిసార్లు స్వయంగా మ్యూజిక్ కంపోజ్ కూడా చేస్తోంది. అయితే శృతి హాసన్ తన తండ్రి నటించిన 'థగ్ లైఫ్' మూవీ కోసం 'విన్వేలి నాయకన్' అంటూ సాగే పాట పాడి అలరించింది. అర్థవంతమైన సాహిత్యం, రెహమాన్ స్వర రచన, శృతి హాసన్ మెస్మరైజింగ్ వాయిస్ వలన ఈ పాటకి అశేష ఆదరణ లభిస్తుంది. ఇటీవల ఈ మూవీకి సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమంలో కూడా ఈ పాటను స్టేజ్‌పై పాడి అదరగొట్టింది. తన తండ్రి ముందు శృతి హాసన్ అదిరిపోయే పర్‌ఫార్మెన్స్ ఇవ్వడంతో ఫ్యాన్స్ కూడా ఫుల్ ఖుష్ అయ్యారు. అయితే ఈ రోజు థగ్ లైఫ్ రిలీజ్ సందర్భంగా తన అనుభూతిని అభిమానులతో పంచుకుంది శృతి హాసన్. థగ్ లైఫ్ చిత్రంలో పాట పాడడం నాకు జీవిత కాల అనుభవం. నాకు ఇలాంటి అవకాశం వస్తుందని కలలో కూడా ఊహించలేదు. తండ్రి మూవీలో పాట పాడే అదృష్టం ఎంత మంది కూతుళ్లకి దక్కుతుందో తెలియదు కాని నిజంగా నాకు ఇదొక లైఫ్ టైమ్ ఎక్స్‌పీరియెన్స్. పాటను అద్భుతంగా ఆలపించానని రోజు వందలకొద్ది మెసేజ్‌లు వస్తున్నాయి. నేను నచ్చని వాళ్లు కూడా నాకు మెసేజ్‌లు చేస్తున్నారు. ఇంటివద్ద పియానో మీద ఈ పాట రిహార్సల్స్ చేశాను. రికార్డింగ్ సమయంలో ఎలాంటి ఒత్తిడికి గురి కాలేదు. నా కెరీర్‌లో ఇది మెమోరబుల్ సాంగ్ అని శృతి పేర్కొంది.




## హరిహర వీరమల్లు మరోమారు వాయిదా?

ఈ నెల 12న రావాల్సిన 'హరిహర వీరమల్లు' వాయిదా పడినట్టే కనిపిస్తోంది! విజువల్ ఎఫెక్ట్స్ పనులు పూర్తి కాకపోవడంతో మరోమారు సినిమాని వాయిదా వేయాలని నిర్ణయించారు. కొత్త తేదీ ఖరారుపై ప్రస్తుతం చిత్రబృందం కసరత్తులు చేస్తోంది. వచ్చే నెలలో సినిమాని విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. తేదీపై స్పష్టత వచ్చిన వెంటనే చిత్రబృందం అధికారికంగా ప్రకటించనుంది. ఐదేళ్ల కిందట మొదలైన ఈ సినిమా, సుదీర్ఘకాలం సెట్స్‌పైనే ఉంది. ఇటీవలే చిత్రీకరణ పూర్తయింది. 12న విడుదల చేయాలని నిర్ణయించిన చిత్రబృందం, ఆ మేరకు ప్రచార కార్యక్రమాల్ని నిర్వహించింది. అయితే . పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా నటించిన చిత్రమిది. నిధి అగర్వాల్ కథానాయిక. క్రిష్ జాగర్లమూడి, జ్యోతికృష్ణ దర్శకులు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్ రావు నిర్మిస్తున్నారు. ఎ.ఎమ్.రత్నం సమర్పకులు. మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో సాగే కథ ఇది. ఈ చిత్రానికి కీరవాణి స్వరకర్త. పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'ఓజీ' చిత్రీకరణ వడివడిగా సాగుతోంది. ఇటీవలే ముంబయి షెడ్యూల్‌ని పూర్తి చేసుకున్న ఈ చిత్రం గురువారం నుంచి విజయవాడలో చిత్రీకరణ చేసుకోనుంది. ఈ షెడ్యూల్‌తోనే సినిమా పూర్తి కానున్నట్టు సమాచారం. సుజీత్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని డి.వి.వి.దానయ్య నిర్మిస్తున్నారు. సెప్టెంబరు 25న సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్టు ఇటీవలే నిర్మాత అధికారికంగా ప్రకటించారు.

## పళని మురుగన్‌ను దర్శించుకున్న సూర్య



కోలీవుడ్ స్టార్ నటుడు సూర్య పళని మురుగన్ ఆలయాన్ని దర్శించుకున్నాడు. గురువారం ఉదయం పళనికి వెళ్లిన సూర్య, దర్శకుడు వెంకీ అట్లూరి, నిర్మాత నాగవంశీ మురుగన్‌ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకముందు సూర్య రాకతో ఆలయ అధికారులు ఆయనకు ఘనస్వాగతం పలికి దర్శనానంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి. రెట్రో సినిమా తర్వాత సూర్య తన తదుపరి చిత్రం వెంకీ అట్లూరితో చేస్తున్న విషయం తెలిసిందే. 'సూర్య 46 అంటూ రాబోతున్న ఈ ప్రాజెక్ట్ త్వరలోనే షూటింగ్ ప్రారంభించనుంది. ఈ సందర్భంగానే సూర్య స్వామివారి ఆశీస్సులు తీసుకోవడానికి ఆలయాన్ని సందర్శించినట్లు తెలుస్తోంది. ఆలయానికి వచ్చిన సూర్య క్లీన్ షేవ్‌లో కనిపించడంతో ఆయన లుక్ వైరల్‌గా మారింది. సూర్య 46 షూటింగ్ జూన్ 9న స్టార్ట్ కాబోతున్నట్లు– సమాచారం. ఈ చిత్రంలో సూర్య సరసన మమితా బైజు కథానాయికగా నటిస్తున్నారు. అంతేకాకుండా, రవీనా టాండన్ మరియు రాధిక కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.

## అనుష్క పోస్టర్.. 40 యాక్సిడెంట్లు!

టాలీవుడ్ గోల్డెన్ లెగ్ అనుష్క గురించి ఎంత చెప్పకున్నా తక్కువే అవుతుంది. మామూలుగా ఒక హీరోయిన్ కెరీర్ మహా అయితే పదేళ్లు ఉంటుంది. గట్టిగా నిలుపుకుంటే మరో 5 ఏళ్లు వేసుకున్న 15 ఏళ్లు. కానీ.. అనుష్క మాత్రం దాదాపు రెండు దశాబ్దాలుగా ఇండస్ట్రీలో ఉంది. ఉండటమే కాదు.. ఇప్పటికీ అంతే క్రేజ్.సరిగ్గా 2005లో 'సూపర్' సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ- ఇచ్చి.. ఫస్ట్ సినిమాతోనే మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఆ తర్వాత మళ్లీ అనుష్క వెనక్కి తిరిగి చూసుకోలేదు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో హిట్ల మీద హిట్లు- కొడుతూ తిరుగులేని క్రేజ్ సంపాదించుకుంది. అయితే కెరీర్ పీక్స్‌లో ఉండగా పాత్రల విషయంలో హీరోయిన్ లు చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. కానీ అనుష్క తన కెరీర్‌లో కొన్ని రిస్కీ పాత్రలు కూడా చేసింది. అందులో ఆమె 'వేదం' చిత్రంలో చేసిన వేశ్య పాత్ర ఒకటి. దర్శకుడు క్రిష్ జాగర్లమూడి తెరకెక్కించిన ఈ సినిమా రిలీజ్ అయి 15 ఏళ్లు పూర్తి చేసుకుంది. దీంతో రీసెంట్ ఈ మూవీ రిలీజ్ టైం లో జరిగిన సంఘటన ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అయితే వేదం సినిమా ప్రమోషన్ కోసం అనుష్క పసుపు చీర కట్టుకొని వెనక్కి తిరిగి చూస్తున్న స్టిల్స్ తెగ వాడేశారు. పలు చోట్ల హోర్డింగ్ కూడా పెట్టారు. అయితే పంజాగుట్ట సర్కిల్ లో కూడా అనుష్క వెనక్కి తిరిగి చూస్తున్న ఫొటోని చాలా పెద్దగా పెట్టారట. అయితే అనుష్కని చూస్తూ వాహనదారులు యాక్సిడెంట్ల బారిన పడడం అప్పట్లో చర్చనీయాంశం అయింది. దాదాపు 40 మైనర్ యాక్సిడెంట్స్ జరగడంతో పోలీసులు ఏఐఃఈ అధికారులతో కలిసి అనుష్క హోర్డింగ్ ని తొలగించారట. ప్రజంట్ ఈ న్యూస్ తెగ వైరల్ అవుతుంది.



**Owner, Editor, Printed & Published:** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District - 500098. Telangana. Printed at S.A Printers, D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District, Telangana, -500098. **RNI NO TELTEL/2023/86487**, Cell: 8125972476. website: quicktodaynews.com, e-mail: quicktodaynews@gmail.com